RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 30 । జూలై । 2026

# కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజు పదవీ విరమణ

## పదవీ విరమణ సందర్భంగా షాలేం రాజుకు ఘన సన్మానం

### న్యాయవాదుల సంఘం, సింగరేణి అధికారులు అభినందనలు



**కొత్తగూడెం సింగరేణి, జూలై 29 (తెలంగాణ వాణి)**

రేపు పదవీ విరమణ చేయనున్న సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజును న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, సింగరేణి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రటరీ మహేష్ గడిపెల్లి, స్పోర్ట్స్ సెక్రటరీ దేవదాస్ బానోత్, సింగరేణి ప్యానెల్ అడ్వకేట్ రమేష్ కుమార్ మక్కడ్, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ థావుర్యా నాయక్ తదితరులు షాలేం రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడిన న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, సింగరేణి సంస్థ అభివృద్ధికి షాలేం రాజు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘన సన్మానం
### శాలెం రాజు సేవలను కొనియాడిన
### యూనియన్ నాయకులు





**కొత్తగూడెం సింగరేణి, జూలై 29 (తెలంగాణ వాణి)**

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్గా విధులు నిర్వహిస్తూ ఈనెల 31న పదవి విరమణ చేయుచున్న శాలెం రాజుకు ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా నాయకులు జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్, బ్రాంచ్, ఫిట్, ఆర్గనైజర్స్, ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జీఎంను పూలబొకే, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎం.డి రజాక్ మాట్లాడుతూ శాలెం రాజు గత మూడు సంవత్సరాలుగా కొత్తగూడెం ఏరియా అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ ఏర్పాటు, రామవరం డిస్పెన్సరీని పునఃప్రారంభించడం, గౌతమ్పూర్, రామవరం కమ్యూనిటీ హాల్లలో వసతులు కల్పించడం, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్లో లైటింగ్ టవర్లు, చుట్టూ వాల్ నిర్మాణం, కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ, ప్రగతి వనంలో ప్రతి ఏటా దసరా, సింగరేణి దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు, గుళ్లు, చర్చిలు, మసీదులకు సహాయం, కార్మికులకు కొత్త క్వార్టర్స్ నిర్మాణం తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. అధికారులు, యూనియన్ నాయకులతో సమన్వయంతో పనిచేసి కొత్తగూడెం ఏరియాను ఉత్పత్తి, ఉత్పాదకతలో ముందు వరుసలో నిలిపారని పేర్కొన్నారు. జీఎం శాలెం రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి, నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తే సింగరేణి సంస్థ భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్తుందని అన్నారు. ఐఎన్టియుసి నాయకులు శుభాకాంక్షలు తెలిపి, వారు కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు బుటిక రాజేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావు, పోచం శ్రీనివాస్ విప్లవ్, భీముడు, నాగార్జున, కాసర్ల సమ్మయ్య, మేంగాని అశోక్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, కే. నటరాజ్, సి.హెచ్. సాగర్, మల్లికార్జున్, భరత్, భాను కమల్, కే. శ్రీనివాస్, సలిగంటి తిరుపతి, ఎస్.డి. యాకుబుద్దీన్, బొజ్జ వెంకటస్వామి, కే. నాగేశ్వరరావు, వల్లాల సాంబశివరావు, ఎం.డి సవీర్, ఎం.డి గౌస్, కట్ట నరసింహారావు, పూర్ణ, ఎస్. ప్రభాకర్, కొప్పుల కుమార్, వేల్పుల వినయ్, కిషోర్, కార్తీక్ చంద్ర, పిల్లి రాజ్ కొమురయ్య, చందులాల్, ఖాజా పాషా, ఎస్. మహేశ్వరావు, అశోక్, భూక్య బాబు, జడల చంద్రశేఖర్, కోదుమూరి సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, ఉమర్, శాంతి కుమార్, రెహమాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే-5 ఇంక్లైన్లో జీఎం షాలెమ్ రాజుకు ఘన వీడ్కోలు





**కొత్తగూడెం, జూలై 29 (తెలంగాణ వాణి):**

ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెమ్ రాజుకు పీవీకే–5 ఇంక్లైన్లో ఘన వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు షాలెమ్ రాజును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 37 ఏళ్ల సేవాకాలంలో బొగ్గు ఉత్పత్తి, భద్రత, ఉద్యోగుల సంక్షేమం, యాజమాన్యం–కార్మికుల మధ్య సత్సంబంధాల పెంపులో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీవీకే నెం.5 ఇంక్లైన్ ఏజెంట్ రామ్ భరోస్ మెహతో, మేనేజర్ పి.రవికిరణ్ , ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ , ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు , గ్రూప్ ఇంజనీర్ గోదావరి శ్రీనివాసరావు, సేఫ్టీ ఆఫీసర్ అనిల్ సాగర్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ , ఐఎన్ టియుసి ఫిట్ సెక్రటరీ చిలక రాజయ్య , ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ భూక్యా రమేశ్ , పిట్ ఇంజనీర్ శ్రీనివాస్ ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మణుగూరు బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలి : బీఎంఎస్పీకే

### ఓసి2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ విషయంలో
### రాష్ట్ర ప్రభుత్వం కుట్ర
### సింగరేణికి పోటీగా జెన్కో తో ప్రైవేటీకరణకు
### గ్రీన్ సిగ్నలా!
### జెన్కో కు అవకాశం కల్పించడం సింగరేణి
### ప్రయోజనాలకు విరుద్ధం!
### బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం
### కాంట్రాక్టీకరణకు శ్రీకారం
### బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక
### సంఘ్ నేతల ఆగ్రహం వ్యాఖ్య





**కొత్తగూడెం సింగరేణి, జూన్ 29 (తెలంగాణ వాణి)**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో లాగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వము సింగరేణిని ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పజెప్పటానికి కుట్రలు పన్నుతోందని ఏబికేఎంఎస్, బిఎంఎస్ జాతీయ కార్యదర్శి పి మాధవ్ నాయక్ ఆరోపించారు. ఇటీవల స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షుడు బి రామ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ మనుగడకు భంగం కలిగించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. మణుగూరు ఏరియాలోని పీకే ఓసి2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ వేలంపాటలో సింగరేణితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ జెన్కోను కూడా పాల్గొనేందుకు అనుమతించడం సింగరేణి ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్ను జెన్కో పేరుతో ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహించడం వల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరులో అమలు చేయాలనే ప్రయత్నం ఆందోళన కలిగిస్తోందన్నారు. సింగరేణికి లభించాల్సిన బొగ్గు బ్లాకులను ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానం చివరికి సింగరేణి బలహీనతకు, కార్మికుల ఉపాధికి, రాష్ట్ర ప్రజల ఆస్తికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం నిజంగా సింగరేణి అభివృద్ధికి కట్టుబడి ఉంటే, మణుగూరు పీకే ఓసి2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ను సింగరేణికే దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే జెన్కోను వేలంపాట పోటీ నుండి ఉపసంహరించుకునే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జెన్కో పేరుతో ప్రైవేటీకరణకు దారితీసే నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. అంతేగాక సింగరేణి ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలు కొనసాగితే బీఎంఎస్ సింగరేణి వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్ని కుట్రలు పన్నిన కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి మణుగూరు పీకే ఓ సి డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జీవీ కృష్ణారెడ్డి, టి.ఎస్. పవన్ కుమార్, అజ్మీరా వెంకటేశ్వర్లు, మొగిలి పాక రవి, కోదండరాం, శైలేష్, భూపతి రాజు, వీర కుమార్, ఠాకూర్, వీరన్న, నరేష్, జి మోహన్రావు, ఎం శ్రీనివాస్సంగం చందర్, అల్లి ప్రకాష్, చంద్రశేఖర్ వడ్డీ కాసులు బి రవి పాల్గొన్నారు.

## పాత పాల్వంచలో ఘనంగా గురుపూజా మహోత్సవం

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు
### అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం



**పాల్వంచ, జూలై 29 (తెలంగాణ వాణి):**

పాత పాల్వంచ 46వ డివిజన్లోని శ్రీ షిరిడి సాయిబాబా భజన మందిరం, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా గురుపూజా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పూలాభిషేకం నిర్వహించగా, వివిధ దేవాలయాల అర్చకులు, ధర్మకర్తలు, ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వహణ కమిటీ కొత్వాల దంపతులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించింది. అనంతరం వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, గురువులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనపై యువతకు అవగాహన







**ఖమ్మం, జూలై 29 (తెలంగాణ వాణి):**

మేరా యువ భారత్, ఖమ్మం ఆధ్వర్యంలో "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" అంశంపై జిల్లాస్థాయి 8 రకాల పోటీలు స్వర్ణ భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్ రెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కవిత్వం, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాసం, గ్రూప్ డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిలిం, స్కిట్ విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయిలో విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

### - ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన జూలూరుపాడు ఎస్సై జీనత్ కుమార్

**జూలూరుపాడు, జూలై 29 (తెలంగాణ వాణి)**

మండల పరిధిలోని పాపకోల్లు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న భీమ్లా తండా గ్రామంలో బహిరంగ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్టు సమాచారం మేరకు జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులను నిర్వహించారు. ఘటన స్థలాన్ని చేరుకుని ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు . వారి వద్ద నుండి 1300 రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్, 104 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అటువంటి సంఘటనలపై సమాచారం ఉంటే వెంటనే సంబంధిత స్థానిక పోలీస్ స్టేషనులకు లేదా 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ముప్పనపల్లి గ్రామంలో వరద ప్రవాహం

### ఇండ్లలోని చేరిన వరద నీరు
### తీవ్ర అవస్థలు పడుతున్న గ్రామస్తులు
### ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు
### తరలించిన ఎస్సై



**కన్నాయిగూడెం, జూలై29 (తెలంగాణ వాణి)**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ముప్పనపల్లి గ్రామంలో వరద ప్రవాహం ఎక్కువగా కావడంతో వరద నీరు ఇండ్లలోకి చేరింది. గ్రామానికి చెందిన నరెడ్ల లింగమూర్తి,చింతగుట్ల సుమన్,కటకం ధనలక్ష్మి కుటుంబాల ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మండలంలో పలు ప్రాంతాల్లో వరదప్రవాహంనెలకొన్నాయి. కొన్ని కుటుం బాలు ఇళ్లను వదిలి వెళ్లలేకవరదనీటిలోనే కాలం గడుపు తున్నారు.

**వరద ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించిన ఎస్సై**

కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరింది ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై వెంకటేష్ ట్రాక్టర్ ద్వారా వరద ముంపు బాధితులను సామాగ్రితో సహా సురక్షిత ప్రాంతాలకు తరలించారు ఈ సహాయక చర్యల్లో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాంబాబు సుమన్ కూడా పాల్గొని బాధితులను పరామర్శించారు.

**పొంగిన కంతనపల్లి వాగు రాకపోకలకు అంతరాయం**

కన్నాయిగూడెంలోని కంతనపల్లి పెద్ద చెరువుకు సమీపంలో ఉన్న వాగు ప్రధాన రహదారిపై ఉప్పొంగి ప్రవహిస్తోంది భారీగా వరద చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.
వాహనదారులు రాకపోకల్లో జాగ్రత్తలు పాటించాలని, వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నాలు చేయొద్దని సూచించారు.

**సమ్మక్క బ్యారేజ్ని పరిశీలించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాడి రాంబాబు**

భారీ వర్షాల నేపథ్యంలో తుపాకులగూడెం సమ్మక్క బ్యారేజ్ ని నీటి ప్రవాహాన్ని,బ్యారేజ్ పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి రాంబాబు పరిశీలించారు వర్షాల కారణంగా బ్యారేజ్ వద్ద నీటిమట్టం పెరగడంతో పై అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు బ్యారేజ్ పై వరద నీటిని గమనించి భారీ వర్షాలతో సమ్మక్క బ్యారేజ్ వద్ద నీటిమట్టం పెరుగుతుండటంతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

**అధికారుల సూచన:**

శిథిలావస్థలో ఉన్న ఇల్లు,మట్టి గోడల ఇళ్లలో నివాసం ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని,వీలైతే ఇతర ప్రాంతాలకు సురక్షితంగా తరలి వెళ్లాలని సూచించారు.

## అసంఘటిత కార్మికుల హక్కుల కోసం పోరాటం: ఏఐటీయూసీ



**తల్లాడ, జూలై 29 (తెలంగాణ వాణి):**

అసంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం చేస్తుందని జిల్లా నాయకుడు మంకెన కృష్ణ తెలిపారు. కనీస వేతనం రూ.26 వేల అమలు, హమాలీలకు సంక్షేమ బోర్డు, గ్రామపంచాయతీ గుమస్తాలకు వేతనాల పెంపు, ఆటో కార్మికులపై వేధింపులు నిలిపివేయడం, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఏపీఓ, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు ఈలప్రోలు తిరుపతి రావు భవన్ నిర్మాణ కార్మికులు మొకరం రాజేష్, బీరెల్లి రవి, రేగళ్లవెంకటేశ్వర్లు,జక్కులవెంకన్న,గుడిపల్లిగోపికృష్ణ పాల్గొన్నారు.

RNI NO: APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 30 । జూలై । 2026

## అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే జారె చేయూత





అశ్వారావుపేట, జూలై 29 (తెలంగాణ వాణి):
అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అండగా నిలుస్తున్నారు. నియోజకవర్గానికి చెందిన 278 మంది బాధితుల ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను అధికారులకు అందజేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం జానకిపురానికి చెందిన కట్టం రవి గుండె శస్త్రచికిత్స కోసం రూ. 2.50 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆగస్టు 10న జైల్ భరో విజయవంతం చేయాలి: సిఐటియూ, ఎఐకెఎస్ , ఎఐఎడబ్ల్యూయు

అశ్వారావుపేట, జూలై 29 (తెలంగాణ వాణి):






కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియూ, ఎఐకెఎస్ , ఎఐఎడబ్ల్యూయు నాయకులు పిలుపునిచ్చారు. సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని వారు విమర్శించారు. లేబర్ కోడ్‌ల రద్దు, కనీస వేతనం రూ. 26 వేలు, పంటలకు గిట్టుబాటు ధరల చట్టం, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ తదితర డిమాండ్ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

## ఎస్ఐఆర్ నమోదు వేగవంతం చేయాలి: బీజేపీ నేత కందుల కిషోర్



చర్ల, జూలై 29 (తెలంగాణ వాణి):
బీజేపీ ఎస్ఐఆర్ మండల ప్రవాస్ అభియాన్‌లో భాగంగా జిల్లా ఉపాధ్యక్షుడు కందుల కిషోర్ చర్ల మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. బీఎల్ఓలతో సమావేశమై నమోదు పురోగతి, సమస్యలపై వివరాలు తెలుసుకుని నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మార్వో శ్రీనివాస్‌ను కలిసి మండలంలోని ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్, ప్రధాన కార్యదర్శి బి. సందీప్, కార్యదర్శి ముత్తవరపు శ్రీనివాస్ చారి, జిల్లా కౌన్సిలర్ బాబా పాహిం, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణ, కంపెల్ల ప్రభాకర్, యువమోర్చా నాయకుడు పి. వినయ్, మల్లాల ప్రశాంత్, చుక్క శివ, విశ్వనాథ్, కుప్ప మాధవరావు, గుమ్మల వెంకన్న, ఉయిక రాంబాబు, సంతపూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే కోరం కనకయ్య





టేకులపల్లి, జూలై 29 (తెలంగాణ వాణి):
టేకులపల్లి మండల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, నిధుల వినియోగం, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీదేవి, సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ నాయక్, సర్పంచులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం పర్యటనకు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా





ఖమ్మం, జూలై 29 (తెలంగాణ వాణి):
జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేయగా, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్ఎస్పీ అతిథి గృహంలో ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన మనోజ్ సిన్హాకు, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక వసతులు తదితర అంశాలపై కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం






తల్లాడ, జూలై 29 (తెలంగాణ వాణి):
అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా తల్లాడ అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో అటవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పులులు, అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పులులను, అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జి. ఉమా పేర్కొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పోకల దమ్మక్క యాత్ర



భద్రాచలం, జూలై 29 (తెలంగాణ వాణి):
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో పోకల దమ్మక్క యాత్ర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య నిర్వహించిన యాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, పోకల దమ్మక్క విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, దేవస్థానం ఈవో దామోదర్, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



నకిరేకల్, జూలై 29 (తెలంగాణ వాణి):
నకిరేకల్ మున్సిపాలిటీ 5, 6 వార్డుల్లో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్డీపీఓ రవీందర్




ములుగు, జూలై 29 (తెలంగాణ వాణి):
భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ములుగు సబ్‌డివిజన్ ఎస్డీపీఓ రవీందర్ సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు, కాలువలను దాటరాదని, లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాహనదారులు రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ప్రయాణించి పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా పోలీసులు 24 గంటలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, ప్రజలు అధికారుల హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## ముద్దునూరులో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు





తల్లాడ, జూలై 28 (తెలంగాణ వాణి):
మండలంలోని ముద్దునూరు గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం, మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ బీఎల్ఏ ఇన్‌చార్జ్ రాయల రాము ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా, హెల్త్ క్యాంపులో వృద్ధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాచలం, జూలై 29 (తెలంగాణ వాణి):
గురుపౌర్ణమి సందర్భంగా భద్రాచలం కూనవరం రోడ్డులోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. సాయిబాబాను దర్శించుకుని హారతి స్వీకరించిన అనంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ హేమంత్ సహదేవరావు



ములుగు, జూలై 29 (తెలంగాణ వాణి):
జిల్లాలో మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు సూచించారు. వాజేడు మండలం చీకుపల్లిపెద్దగొల్లగూడెం ఇసుకవాగు డైవర్షన్ రోడ్డు పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ప్రత్యామ్నాయ రహదారి పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలతో డైవర్షన్ రోడ్డు దెబ్బతినడంతో జాతీయ రహదారి-163పై రాకపోకలు తాత్కాలికంగా నిలిచాయని తెలిపారు. వరద తగ్గిన వెంటనే రహదారిని పునరుద్ధరించాలని, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## యూరియా బుకింగ్‌లో నిర్లక్ష్యం.. రైతుల ఆగ్రహం




కల్లూరు, జూలై 29 (తెలంగాణ వాణి):
కల్లూరు మండలంలో యూరియా బుకింగ్ విషయంలో వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు యూరియా అందుబాటులో ఉంటుందని సమాచారం ఇచ్చినా, యాప్‌లో స్టాక్ కనిపించకపోవడంతో రైతులు నిరాశ వ్యక్తం చేశారు. సీజన్‌లో కీలకమైన యూరియా పంపిణీని పారదర్శకంగా, చెప్పిన సమయానికి అందుబాటులో ఉంచాలని రైతులు, రైతు సంఘాలనాయకులుఅధికారులనుడిమాండ్ చేశారు.

## గురుపౌర్ణమి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





అశ్వారావుపేట, జూలై 29 (తెలంగాణ వాణి):
వినాయకపురంలో గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో 60 మంది యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో అశ్వారావుపేట, భద్రాచలం ఏరియా ఆస్పత్రుల వైద్య బృందం పాల్గొని వైద్య పరీక్షల అనంతరం రక్తాన్ని సేకరించింది. అనంతరం అన్నసమారాధన నిర్వహించగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రక్తదానం మహాదానమని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని వైద్యులు పిలుపునిచ్చారు.

## భద్రాద్రి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా మంద శ్రీను

జూలూరుపాడు, జూలై 29 (తెలంగాణ వాణి):



తెలంగాణ రాజ్యాధికార పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా మంద శ్రీనును నియమించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆమోదంతో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల మనోజ్ ఆదేశాల మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ సిద్ధాంతాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం తో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించారు.

## అనారోగ్య బాధితుడు అన్వర్‌కు ఆర్థిక సాయం



అశ్వారావుపేట, జూలై 29 (తెలంగాణ వాణి):
అశ్వారావుపేటకు చెందిన అనారోగ్య బాధితుడు అన్వర్‌కు బీఆర్ఎస్ నాయకురాలు కాసాని పద్మ రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి చొరవతో ఉస్మానియా ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. కాసాని పద్మ అందించిన సాయంతో కుటుంబానికి ఊరట లభించగా, స్థానికులుఆమె సేవాభావాన్ని అభినందించారు.

## భారీ వర్షాల హెచ్చరిక: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి విజయ్ నాయుడు

చర్ల, 29 జూలై (తెలంగాణ వాణి):



రాబోయే రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పని ఉంటేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని, వాగులు, వంకలు, వరద ప్రవాహాలు ఉన్న ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించారు. రైతులు పొలాలకు వెళ్లే సమయంలో, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అన్నారు. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాలు, శిథిల భవనాల సమీపంలో సంచరించవద్దని హెచ్చరించారు. అధికార యంత్రాంగం జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించి, అవసరమైతే స్థానిక అధికారులకు సమాచారం అందించాలని విజయ్ నాయుడు కోరారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 30 । జూలై । 2026

# విద్యార్థుల భవిష్యత్తుపై పెట్టుబడే అసలైన అభివృద్ధి



### 4.85 కోట్లతో ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

### విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, అత్యాధునిక వసతులు కల్పన

**ఖమ్మం, పాలేరు, జూలై:29 (తెలంగాణ వాణి)**

ప్రభుత్వ విద్యా రంగంలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని వసతులు కల్పించి,కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన మంత్రి ఖమ్మం రూరల్ మండలం,ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.4 కోట్ల 85 లక్షల వ్యయంతో అదనపు వసతి గృహం, డైనింగ్ హాల్, వంటగది, అదనపు తరగతి గదులు, టాయిలెట్ బ్లాక్‌లు, వంట షెడ్లు, ఓవర్ హెడ్ ట్యాంక్,సోలార్ ఫెన్సింగ్ తదితర మౌళిక వసతుల నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాల్లో జన్మించిన పిల్లలు కూడా కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్య అందించాలనే సంకల్పంతో భారీ స్థాయిలో నిధులు కేటాయించామని అన్నారు.ఈ పాఠశాలలో రూ.4.85 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత విద్యార్థినులకు మరింత మెరుగైన వసతి,భద్రత,పరిశుభ్రత, విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుపై పూర్తి దృష్టి సారించేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. పేదరికం కారణంగా చదువు ఆగిపోవద్దనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని ఆశతో ఆశ్రమ పాఠశాలలకు పంపుతున్నారని,ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థినులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని చదువును జీవిత లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్య మాత్రమే జీవితాన్ని మార్చగల శక్తి అని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి నాణ్యమైన విద్య, మంచి విలువలు అందించాలని కోరారు. ప్రతి విద్యార్థిని సమాజానికి ఆదర్శంగా నిలిచే వ్యక్తిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఐటీడీఏ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. వ్యక్తిగత ఆసక్తితో పాఠశాలల్లో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.ప్రభుత్వం విద్యను సంక్షేమ కార్యక్రమంగా మాత్రమే కాకుండా రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే పెట్టుబడిగా భావిస్తోందని,పేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరేలా అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతుల కల్పన జరుగుతున్నట్లు, విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి చేసుకొని బయటకు వెళ్లి బ్రతికేవిధంగా పాఠశాలలు తీర్చిదిద్దుతామన్నారు. పిల్లలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ,చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు.చదువు సమాజంలో గౌరవం ,గుర్తింపు ఇస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు.ఐటిడిఏ, భద్రాచలం పీవో బి. రాహుల్ మాట్లాడుతూ,విద్యార్థులు విద్యతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రైమరీ పిల్లలకు ఉద్దీపకం కార్యక్రమం చేపట్టామని, దీనికి సంబంధించిఉద్దీపకం1,2 పుస్తకాలు మంత్రివర్యులు ఆవిష్కరించారని, ఉద్దీపకం- 3 పుస్తకాన్ని ఇప్పుడు ఆవిష్కరి స్తారని అన్నారు.పిల్లల చదువు తర్వాత ఉపాధి దిశగా గైడెన్స్ కి వారధి కార్యక్రమం చేపట్టనున్నట్లు పీవో తెలిపారు. పిల్లల చదు వుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు.ఈ సందర్భం గా మంత్రి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్ర మాల్లో ఏదులాపురం మునిసిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్,ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీని వాస్ ,హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయ్ చంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## కష్టాలను జయించి జీవితాన్ని గెలిచిన నందిని..

## ప్రతి మహిళకు స్ఫూర్తి: నీలాజ్యోతి

**ఆత్మవిశ్వాసం, స్వయంకృషి, ఆర్థిక స్వావలంబనే**

**మహిళల అసలైన శక్తి**

**పోరాడే మహిళలను గౌరవించడం సమాజం బాధ్యత**

**ప్రోత్సహించడం ప్రభుత్వాల కర్తవ్యం**



**హైదరాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి):**

జీవితంలో ఎదురయ్యే కష్టాలు మనిషిని బలహీనుడిని చేయవని, వాటిని ధైర్యంగా ఎదుర్కొనే సంకల్పమే విజయానికి పునాదిగా నిలుస్తుందని గ్లోబల్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్, కన్స్యూమర్ ప్రొటెక్షన్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పొయట్ జర్నలిస్ట్, ఫ్యామిలీ మోటివేటర్, సోషల్ వర్కర్ నీలాజ్యోతి అన్నారు.హైదరాబాద్‌కు చెందిన క్యాబ్ డ్రైవర్ నందిని జీవిత ప్రయాణం నేటి మహిళలకు ఆత్మవిశ్వాసం, పట్టుదల, స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు ఆదర్శంగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు.చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోవడం, వైవాహిక జీవితంలో ఎదురైన ఇబ్బందులు, క్యాన్సర్‌తో పోరాటం, అప్పుల భారాన్ని అధిగమించడం వంటి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ నందిని ఏనాడూ వెనుకడుగు వేయకుండా తన ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం క్యాబ్ డ్రైవర్‌గా కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని నిలబెట్టడం నిజమైన స్ఫూర్తిదాయక గాథ అని నీలాజ్యోతి కొనియాడారు.ప్రతిరోజూ కష్టపడుతూ పిల్లలకు మంచి విద్య, మంచి భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నందిని వంటి మహిళలు మహిళా సాధికారతకు సజీవ ఉదాహరణలని తెలిపారు. ఇటువంటి జీవిత గాథలు నిరాశలో ఉన్న ఎందరికో ఆశాకిరణాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.మహిళలు సమస్యలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో, నైపుణ్యంతో, ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేయాలని సూచించిన నీలాజ్యోతి, ప్రతి మహిళ విజయానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమన్నారు. మహిళల కలలను గౌరవించే కుటుంబాలే అభివృద్ధి చెందిన సమాజానికి పునాదిగా నిలుస్తాయని చెప్పారు.తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య రక్షణ, భద్రత, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం వంటి అంశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. జీవిత పోరాటంలో విజయం సాధించిన మహిళలను ప్రత్యేకంగా గుర్తించి సత్కరించే కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మహిళలకు సందేశం ఇస్తూ, కష్టాలు శాశ్వతం కావు.. ధైర్యం శాశ్వతం. ఆత్మవిశ్వాసం ఉన్న మహిళను ఏ పరిస్థితులూ ఓడించలేవు. ప్రతి మహిళ తనపై తాను నమ్మకం పెంచుకుని ఆర్థిక స్వావలంబన సాధిస్తే కుటుంబం బలపడుతుంది.. సమాజం అభివృద్ధి చెందుతుంది.. దేశం మరింత శక్తివంతమవుతుంది అని నీలాజ్యోతి పేర్కొన్నారు.చివరగా, ప్రతి మహిళ బలహీనురాలు కాదు.. అవకాశం దొరికితే చరిత్ర సృష్టించే శక్తి ఆమె సొంతం. పోరాటాన్ని విజయంగా మలిచిన ప్రతి మహిళ సమాజానికి గర్వకారణం. నందిని వంటి మహిళల జీవితాలు భావితరాలకు వెలుగుబాటలుగా నిలుస్తాయి అని నీలాజ్యోతి అన్నారు.

## వర్ష భావాన్ని కలిసికట్టుగా అధిగమిద్దాం : ఏవో పద్మజ



**రాజాపేట జూలై 29 (తెలంగాణ వాణి విలేఖరి)**

ప్రస్తుత ఎల్ నినో ప్రభావం వర్షా బావ పరిస్థితులను కలిసి కట్టుగా అధిగమిద్దామని ఆరుతడి పంటలు రైతులు వేసుకోవాలని వ్యవసాయ అధికారిని పద్మజ అన్నారు. బుధవారం రాజపేట మండలం పాముకుంట రైతు వేదికలో పాముకుంట క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు ప్రజాప్రతినిధుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మూడు రోజుల్లో ఆరితడి పంటల విత్తనాలు రానున్నాయని రైతులు వాటితోటే సేద్యం చేసి సమస్యను అధిగమించాలని కోరారు. ఉలవలు నువ్వులు జొన్నలు పంటలు వేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పి ఎస్ సి ఎస్ చైర్మన్ నమిల మహేందర్ గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాముకుంట సర్పంచ్ రంగ నరేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్లు ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

## రఘునాథపురం వెంకటేశ్వర ఆలయంలో గురుపూజ మహోత్సవం




**రాజపేట, జూలై 29 (తెలంగాణ వాణి):**

రాజపేట మండలం రఘునాథపురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా గురుపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భగవద్ రామానుజుల మూర్తికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం సభ్యులు శివరామకృష్ణ భజన మండలి భక్త బృందం సభ్యులు వికాస తరంగిణి అధ్యక్షులు భోగ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి, బల్ల నరహరి, వికాస తరంగిణి సభ్యులు మాదూరి బాలయ్య, బల్ల నాగభూషణం, సామల భాస్కర్, కటకం సంతోష్ భోగ వెంకటేశం, కల్లూరి అరుణమ్మ, మాదూరి సునంద, కుందారపు ఉమా పొట్టబత్తిని వెంకటేశం, కటకం శ్రీనివాస్, చెన్న బాలా సిద్ధులు తదితరులు పాల్గొన్నారు

## గడ్డపోతారం మున్సిపాలిటీలో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన సదస్సు

**పటాన్చెరు జూలై 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

గడ్డపోతారం మున్సిపాలిటీలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అవగాహన సదస్సు నిర్వహించారు. గడ్డపోతారం మున్సిపాలిటీ కన్వీనర్, అధ్యక్షులు మద్దూరి రాజు ఆధ్వర్యంలో, మున్సిపాలిటీ ఇంచార్జి శంషాబాద్ రాజు పర్యవేక్షణలో వివిధ గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, సవరణలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మద్దూరి మాణిక్యం, శక్తికేంద్రం ఇంచార్జి మద్దూరి పటేల్ బాలయ్య, బీఎల్ఏలు మద్దూరి మహేష్, కొండ వెంకటేష్, నారబోయిని యాదగిరి, వడ్ల సత్యనారాయణ, ఠాకూర్ వికాస్ సింగ్, బూత్ అధ్యక్షుడు అగ్రారం వెంకటేష్, బీఎల్ఓలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించి, అవసరమైన సూచనలు అందజేశారు.



## చౌటుప్పల్‌లో ఇంటింటా భగవద్గీత పుస్తకాల పంపిణీ



**చౌటుప్పల్, జూలై 29 (తెలంగాణ వాణి):**

గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ పాలకుర్ల శివయ్య గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలో ఇంటింటా శ్రీమద్భగవద్గీత పుస్తక ప్రసాదాన్ని పంపిణీ చేశారు. సుమారు వెయ్యి కుటుంబాలకు పుస్తకాలను అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు పాల్గొని భగవద్గీత మానవ జీవితానికి మార్గదర్శకమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి



**చౌటుప్పల్, జూలై 29(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మండలం పతంగి గ్రామ రైతు వేదిక నందు రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావం సాధారణ కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా మండలంలో వర్షపాతం తక్కువ ఉన్నందున స్వల్పకాలిక పంటలు వంటి కందులు ,మినుములు, కూరగాయలు వేయాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో విత్తనాలను వేసుకొని వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి శ్రీలత మాట్లాడుతూ రైతులు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీరు ను పంటలకు అనుకూలంగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పతంగి గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత సుధర్ , రెడ్డిబావి సర్పంచ్ నందగిరి వెంకట్,ఉప సర్పంచ్ బోయ సదానంద సత్యనారాయణ, ఏపీఎం ఈశ్వర్ , ఏఈఓ లు వెన్నెల , వీణ కుమారి, లక్ష్మణ్, కృష్ణ , కార్యదర్శి పద్మజ, రైతులు పాల్గొన్నారు.

## జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి : జేఏసీ డిమాండ్



**హుస్నాబాద్, జూలై 29 (తెలంగాణ వాణి ఆర్సీ)**

తెలంగాణ జానపద సకల కళల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. తెలంగాణలో జానపద కళారూపాలు, కళాకారులు అధికంగా ఉన్నప్పటికీ ప్రత్యేక జానపద అకాడమీ, విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోవడం బాధాకరమన్నారు. అంతరించిపోతున్న కళలను కాపాడేందుకు, కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే జానపద అకాడమీ, విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో కళాకారులు, మేధావులు, కళాపోషకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద సకల పరిరక్షణ జేఏసీ సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ వేముల వీరస్వామి, సామాజిక కార్యకర్తలు డాక్టర్ వేల్పుల జయశంకర్, పిడిశెట్టి రాజు, మల్లేశం, సీనియర్ కళాకారులు చింతల పెల్లి తిరుపతిరెడ్డి, గౌరవేణి కొమురెల్లి,జాగిరి రాజు, చేగురీ గణేష్, నక్క యాదిరెడ్డి,మండల కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 30। జూలై । 2026

## భారతి నాట్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవం





**కొత్తగూడెం (సూర్యోదయ వార్త)**

గురు పౌర్ణమి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత కొత్తగూడెంలోని శ్రీ భారతి నాట్యాలయంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా, నాట్యాలయం శిక్షకురాలు పర్వీన్ చంద్‌కు మొక్కను అందజేసి గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాట్యాలయ విద్యార్థినులు, తల్లిదండ్రులు, కళాభిమానులు పాల్గొన్నారు. గురుపూజతో పాటు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## పదవీ విరమణ సందర్భంగా జీఎంలకు టీజీబీకేఎస్ ఘన సన్మానం

**కొత్తగూడెం (పోరు న్యూస్)**

ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న సింగరేణి సెంట్రల్ వర్క్‌షాప్ జనరల్ మేనేజర్ ఎన్. దామోదర్‌రావు, ఐఆర్‌పీఎం (జనరల్ మేనేజర్) కవిత నాయుడులను తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం (టీజీబీకేఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీజీబీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి దామోదర్ రావు అందించిన సేవలు, అలాగే కార్మిక సంక్షేమం, పారిశ్రామిక సంబంధాల పరిరక్షణలో కవిత నాయుడు చేసిన కృషి అభినందనీయమన్నారు. వారి క్రమశిక్షణ, అంకితభావం ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషా లతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇద్దరు అధికా రులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీని వాస్, సెంట్రల్ సంయుక్త కార్యదర్శి కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శివకుమార్, బ్రాంచ్ కమిటీ సభ్యుడు రవివర్మ, సెంట్రల్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ సూరజ్, అసిస్టెంట్ ఫిట్ అమరేందర్, సివిల్ డిపార్ట్‌మెంట్ ఫిట్ సెక్రటరీ సూర్యనారాయణ, టిబీజీకేఎస్ నాయకులు అహరోన్, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



